



# సూర్య

www.suryaa.com

ఆదిలాబాద్

మంచిర్యాల
నిర్మల్ - కొమరం భీం
ఆసిఫాబాద్

సోమవారం / 12 మే / 2025 / పేజీల 02


ధాన్యం కొనుగోలు కేంద్రాలు

## సజావుగా నిర్వహించాలి

**- జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**

**నిర్మల్,సూర్య మేజర్ న్యూస్ :**

జిల్లాలో వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా కొనసాగేందుకు తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు.ఆదివారం క్యాంపు కార్యాలయంలో సంబంధిత అధికారులతో ఆమె సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా కొనుగోలు



కేంద్రాలను నడిపించాలని సూచించారు. రైతులకు సమస్యలు ఎదురైతే వెంటనే 91829 58858 టోల్‌ఫ్రీ నంబర్‌ను సంప్రదించాలని తెలియజేశారు. ఇప్పటివరకు జిల్లాలో జరిగిన ధాన్యం కొనుగోలు వివరాలను అధికారులతో సమీక్షించిన కలెక్టర్, కొనుగోలు ప్రక్రియను మరింత వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు. వర్షాలు కురిసే అవకాశం ఉన్న నేపథ్యంలో టార్పాలిన్లు సిద్ధంగా ఉంచాలని, కొనుగోలు అనంతరం ధాన్యాన్ని వెంటనే మిల్లులకు తరలించాలని సూచించారు. ఈ ప్రక్రియలో నిర్లక్ష్యం వహిస్తే సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు.ఈ సమీక్ష సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, డీఎం సివిల్ సప్లయిస్ సుధాకర్, డీఆర్డీవో విజయలక్ష్మి,డీసీఓ రాజమల్లు తదితరులు పాల్గొన్నారు.

జన్నారంలో

## ఘనంగా మాతృ దినోత్సవ వేడుకలు

**జన్నారం, మే 11, సూర్య మేజర్ న్యూస్ :**

జన్నారం మండలంలో ప్రపంచ మాతృమూర్తి దినోత్సవ వేడుకలను ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. మనల్ని ఈ ప్రపంచం చూడకముందే మనల్ని తన ప్రాణం కన్నా ఎక్కువగా ప్రేమించే ఒకే



ఒక్కరు అమ్మ. ఆ అమ్మను కంటికి రెప్పలా కాపాడుకోవాల్సిన బాధ్యత పిల్లలపై ఉందనే విషయాన్ని గుర్తుంచుకోవాల్సిన అవసరం ఉంది. అమ్మ నా రేపటి భవిష్యత్తుకై నిత్యం శ్రమించే శ్రామికురాలు నీవే అమ్మ అంటూ అమ్మ ఒడిలో దాక్కున్న పిల్లలు గుర్తు చేసుకునే రోజు వచ్చింది. అమ్మ కడుపులో 9 నెలల పాటు పురిటి నొప్పులతో బాధపడుతూ తన ప్రాణాన్ని పణంగా పెట్టి తన బిడ్డ ఎలాంటి ఇబ్బంది లేకుండా అందంగా జన్మించాలని తాపత్రాయపడే ప్రాణం అమ్మ. అలాంటి అమ్మలకు ఎలాంటి కష్టం రాకుండా చూసుకుంటే చాలు అంతకు మించింది మరొకటి లేదని చెప్పక తప్పదు. ఈరోజు మండలంలో పలు గ్రామాలలో జన్మనిచ్చిన అమ్మల దీవెనలను తీసుకున్నారు. నిండు నూరేళ్లు సంతోషంగా జీవించాలని అమ్మలు ఆశీర్వదించారు.

వన్యప్రాణుల సంరక్షణ

## అందరి బాధ్యత

**- ఎఫ్ఆర్ఓ ఇక్బాల్ హుస్సేన్**

**సిర్పూర్ (టి) మే 11, సూర్య మేజర్ న్యూస్:**

వన్యప్రాణుల సంరక్షణ అందరి బాధ్యతని ఎఫ్ఆర్ఓ ఇక్బాల్ హుస్సేన్ అన్నారు. ఆదివారం కుక్కలు దాడి చేయబోతుండగా పారిపోయి పొరపాటున చీలపల్లి గ్రామంలోని ఓ ఇంట్లోకి వచ్చిన



చుక్కల దుప్పిని, స్థానికులు ఇచ్చిన సమాచారం మేరకు, అటవీ సిబ్బంది దుప్పిని సురక్షితంగా కాపాడినారు.సమాచారాన్ని ఉన్నతాధికారులకు తెలియజేయక వారి సూచన మేరకు అటవీప్రాంతంలో విడిచి పెట్టినారు. దారితప్పి గ్రామంలోకి వచ్చే వన్యప్రాణుల సమాచారాన్ని వెంటనే అటవీఅధికారులకు తెలియజేయాలని, వాటికి హాని తలపెట్టినట్లైతే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని ఎఫ్ఆర్ఓ ఇక్బాల్ హుస్సేన్ తెలియజేశారు. దుప్పిని కాపాడిన వారిలో ఎఫ్ఎస్ఓ మోహన్ రావు, బీట్ ఆఫీసర్లు సంతోష్, అరవింద్, అరుణ్ రెడ్డి వాచర్లు ఇర్ఫాన్, శ్యామ్ రావు, సంజు, గణపతి, రవి ఉన్నారు.

## సమ్మెను విజయవంతం చేయండి

## - సిఐటి యు

**కాగజ్నగర్ ,మే 11, సూర్య మేజర్ న్యూస్:**

మే 20న జరిగే దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సీఐటియు జిల్లా కార్యదర్శి ముంజం. శ్రీనివాస్, అన్నారు ఈరోజు ఆదివారం సీఐటీయూ జిల్లా కమిటీ సమావేశం రాజేందర్ అధ్యక్షతన కాగజ్నగర్ పట్టణంలో జరిగింది. మే 20 న జరిగే సార్వత్రిక సమ్మె పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ముంజం శ్రీనివాస్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అవలంబించే కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ, లేబర్ కోడ్ ల రద్దును కోరుతూ మే 20న జరిగే దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెలో అన్నిరంగాల కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని సీఐటీయు జిల్లా




కార్యదర్శి ముంజం శ్రీనివాస్ కార్మికులకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం కార్పొరేట్ల ప్రయోజనం కోసం గతంలో పోరాడి సాధించుకున్న 29 చట్టాలను రద్దు చేసి వాటికి బదులుగా కార్మికులను మోసగిస్తూ 4లేబర్ కోడ్‌లను తీసుకువచ్చారని విమర్శించారు. మోదీ అధికారంలోకి వచ్చిన నుండి కార్పొరేట్ లకు 16 లక్షల 35 వేల కోట్లు మాఫీ చేశారని విమర్శించారు.కనీస వేతనం, సంఘం పెట్టుకునే హక్కు, సమ్మె హక్కు కాలరాయబడ్డాయని ఆవేదన వ్యక్తం చేశారు. 8గంటల పనిని 12గంటలకు పెంచి కార్మికులను శ్రమ దోపిడీకి గురి చేస్తున్నారని విమర్శించారు.కులం,మతం,అస్తిత్వ భావ జాలంతో కార్మికొద్యమం దెబ్బ తీయడానికి, రాజకీయ ప్రయోజనాలను కాపాడుకోవడానికి బిజెపి ప్రయత్నిస్తుందని తెలియజేశారు. కావున కార్మిక ఐక్య పోరాటలను ఉధృతం చేస్తూ జాతీయ స్థాయిలో కార్మిక సంఘాలు ఇచ్చిన మే 20 దేశ వ్యాపిత సమ్మెను కార్మిక వర్గ కర్తవ్యంగా భావించి, జిల్లా లోని ప్రతీ కార్మికుడు సమ్మెలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిఐటియు కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా అధ్యక్షులు, రాజేందర్.ఉపాధ్యక్షులు శ్రీకాంత్.ఆర్ త్రివేణి. సహాయ కార్యదర్శులు. శంకర్. కృష్ణమాచారి,తదితరులు పాల్గొన్నారు.

సర్పంచుల ఎన్నికలు ఆలస్యం

## పంచాయతీ కార్యదర్శులకు శాపం

**- 2024 ఫిబ్రవరి 1 నాటికి ముగిసిన సర్పంచ్ ల పదవీకాలం**
**- దాదాపు ఏడాదిన్నరగా ప్రత్యేక అధికారులతో పరిపాలన నెట్టుకొస్తున్న రాష్ట్ర ప్రభుత్వం**
**- గ్రామాలలో కుంటుపడిన అభివృద్ధి**
**- పంచాయతీ కార్యదర్శులకు తలకు మించిన భారంగా వీధి బల్బుల నిర్వహణ,ట్రాక్టర్‌లలో డీజిల్,బ్లీచింగ్ తదితరు ఖర్చులు**




**సారంగాపూర్, ఏప్రిల్ 12,సూర్య మేజర్ న్యూస్**

సర్పంచ్ ఎన్నికలను రాష్ట్ర ప్రభుత్వం ఆలస్యం చేస్తుండడం పంచాయతీ కార్యదర్శులకు శాపంగా మారింది.సర్పంచుల పదవీకాలం ముగిసి దాదాపు గా ఏడాదిన్నర గడుస్తున్న కూడా రాష్ట్ర ప్రభుత్వం స్థానిక ఎలక్షన్ల ఊసే ఎత్తడం లేదు. 2024 ఫిబ్రవరి 1 వ,తేదీ నాటికి సర్పంచుల పదవీకాలం ముగియగా ఇప్పటివరకు కూడా ఎలక్షన్ల గురించి ఎలాంటి స్పష్టమైన ప్రకటన ప్రభుత్వం నుంచి రాలేదు.దాదాపు ఏడాదిన్నరగా ప్రత్యేక అధికారులతో పరిపాలనను నెట్టుకొస్తుండడంతో గ్రామాలలో సమస్యలు తిష్ట వేశాయి,గ్రామాలలో అభివృద్ధి కుంటుపడింది.ప్రత్యేక అధికారులతో పాటు పంచాయతీ కార్యదర్శులకు సర్పంచులు లేకపోవడంతో అదనపు పని భారం పెరిగింది.గ్రామాలలో చిన్నాచితక పనులు చేయాలంటే కూడా వేలలో ఖర్చు చేయాల్సి ఉంటుంది.వీటన్నిటిని గతంలో సర్పంచులు పని చేయించి ప్రభుత్వం నుండి బిల్లు రాగానే తీసుకునేవారు. ఇప్పుడు ఇవన్నీ ప్రత్యేక అధికారులు లేదా పంచాయతీ కార్యదర్శులు భరించాల్సి వస్తుంది.వీధి బల్బుల నిర్వహణ, చెత్త సేకరించే ట్రాక్టర్లలో డీజిల్, గ్రామాలలో బ్లీచింగ్ చేయడం తదితర ఖర్చులు పంచాయతీ కార్యదర్శులకు తలకు మించిన భారంగా మారింది.ప్రత్యేక అధికారులు ఉన్నప్పటికీ బారమంతా పంచాయతీ కార్యదర్శుల పైకి నెట్టేస్తున్నారు. గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారులుగా వివిధ శాఖలకు చెందిన వారికి విధులను అప్పగించడంతో శాఖపరమైన విధులతోపాటు ప్రత్యేక అధికారి విధులు నిర్వహించడం భారంగా మారడంతో పంచాయతీకి సంబంధించిన అన్ని పనులను కార్యదర్శులే చేయాల్సిన దుస్థితి నెలకొంది. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలను నిర్వహించకపోవడంతో కేంద్ర ప్రభుత్వం నుండి గ్రామ పంచాయతీ లకు రావాల్సిన నిధులను కూడా విడుదల చేయడం లేదు. కుల గణనను నిర్వహించి ఎలక్షన్లను నిర్వహిస్తామని ప్రభుత్వం ప్రకటించినప్పటికీ ఇప్పటివరకు ఎలక్షన్ లను నిర్వహించకపోవడం వెనుక ఆంతర్యమేంటో అర్థం కావడం లేదు.సర్పంచులు లేకపోవడంతో గ్రామ ప్రజలందరూ తమ సమస్యలపై పంచాయతీ కార్యదర్శులను సంప్రదిస్తున్నారని తమ విధుల తో సంబంధం లేని సమస్యలపై మమ్మల్ని నిలదీస్తున్నారని ప్రజలకు ఎలాంటి సమాధానం చెప్పలేని అయోమయ స్థితి ప్రస్తుతం నెలకొందని గ్రామాలలో పంచాయతీ ఎలక్షన్ లను నిర్వహించి సర్పంచులు వస్తేనే పంచాయతీ కార్యదర్శులకు పని భారం తగ్గి చాలా వరకు సమస్యలు పరిష్కారం అవుతాయని కొంతమంది అధికారులు వాపోతున్నారు.

న్యాయవాదులకు శిక్షణ తరగతులు నిర్వహించడం

## హర్షణీయం


2 లో


**- ఐలు కృషి అభినందనీయం - జిల్లా ప్రధాన న్యాయమూర్తి వీరయ్య**
**- ముగిసిన రాష్ట్ర తరగతులు**



సూర్య www.suryaa.com

సోమవారం 12 మే 2025

## న్యాయవాదులకు శిక్షణ తరగతులు నిర్వహించడం హర్షణీయం

### - ఐలు కృషి అభినందనీయం - జిల్లా ప్రధాన న్యాయమూర్తి వీరయ్య - ముగిసిన రాష్ట్ర తరగతులు

**మంచిర్యాల,మే11,సూర్య మేజర్ న్యూస్**

దేశంలో, న్యాయవ్యవస్థలో రోజూ అనేక కొత్త చట్టాలు వస్తున్నాయని, వాటి పట్ల న్యాయవాదులకు పూర్తి స్థాయిలో అవగాహన కలిగించడానికి ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్(ఐలు ) ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి వృత్తి నైపుణ్య శిక్షణా తరగతులు మంచిర్యాలలో నిర్వహించడం అభినందనీయం అని మంచిర్యాల జిల్లా ప్రధాన న్యాయమూర్తి వీరయ్య అన్నారు. వ్యయ ప్రయాసలకోర్చి న్యాయవాదులకు తరగతులు నిర్వహించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. న్యాయవాదులు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి అని



తెలిపారు. రెండు రోజుల పాటు మంచిర్యాలలోనీ సుచిత్ర ఇన్ హెూటల్లో ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఆదివారం రెండు రోజులు జరిగిన శిక్షణ తరగతుల ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి న్యాయవాదికి క్రమ శిక్షణ ముఖ్యం అన్నారు. చట్టాలపై అవగాహన లేకుండా వృత్తిలో విజయం సాధించలేరనీ తెలిపారు. సామాజిక బాధ్యతతో న్యాయవాదులు కక్షిదారులకు న్యాయం చేయాలని అన్నారు. ఈ తరగతుల ముగింపు కార్యక్రమానికి ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు, బార్ కౌన్సిల్ సభ్యులు కొల్లి సత్యనారాయణ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తరగతులు నిర్వహణకు సహకరించిన బార్ అసోసియేషన్ అధ్యక్షుడు జగన్, న్యాయవాది రాజేష్ గౌడ్, అన్ని రకాలుగా సహకరించిన న్యాయవాదులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐలు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పార్థసారథి, రాష్ట్ర కమిటీ సభ్యులు కొయ్యల ఏమాజి, జాడి తిరుపతి, రాష్ట్ర కార్యదర్శి శైలజ, మంచిర్యాల బార్ అసోసియేషన్ అధ్యక్షుడు జగన్, సీనియర్ న్యాయవాదులు చిట్ల రమేష్, మల్లారెడ్డి , రాజేష్ గౌడ్, రవీందర్ రావు, గంగయ్య, దత్తాత్రేయ , శిల్ప, వివిధ జిల్లాల న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు జిల్లాలో ఇన్చార్జి మంత్రి పర్యటన

**ఆసిఫాబాద్ ప్రతినిధి, మే 11,సూర్య మేజర్ న్యూస్ :**

రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ నీటిపారుదల, మహిళ-శిశు సంక్షేమ శాఖ మంత్రి, జిల్లా ఇన్చార్జి మంత్రి ధనసరి అనసూయ (సీతక్క) ఈ నెల 12వ తేదీన జిల్లాలో పర్యటించనున్నట్లు పి.ఎ. టు మంత్రి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 12వ తేదీన మధ్యాహ్నం 3 గంటలకు జిల్లాలోని రెబ్బెన మండలం కొమురవెల్లి గ్రామానికి చేరుకొని సి.సి. రహదారుల నిర్మాణానికి శంకుస్థాపన చేస్తారని, సాయంత్రం 4.05 గంటలకు చింతల మానేపల్లి మండలం డబ్బా గ్రామంలో కొమురం భీం విగ్రహాన్ని ఆవిష్కరిస్తారని, 4.30 గంటలకు కౌటాల మండల కేంద్రంలో ఇందిరమ్మ నమూనా ఇంటిని ఆవిష్కరిస్తారని, 5.15 గంటలకు కాగజ్ నగర్ మండల కేంద్రంలో ప్రధానమంత్రి ఉష పథకం క్రింద మంజూరైన ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆధునీకరణ పనులకు, సమగ్ర శిక్ష పథకం క్రింద కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం జూనియర్ కళాశాల ఆధునీకరణ పనులకు శంకుస్థాపన చేస్తారని తెలిపారు.

## జన్నారంలో ప్రారంభమైన ఆదివాసి మూడు రోజుల శిక్షణ తరగతులు

**జన్నారం, మే 11, సూర్య మేజర్ న్యూస్ :** జన్నారం మండల కేంద్రంలో గల తెలంగాణ హరిత రిసార్ట్ లో మూడు రోజుల పాటు జరగనున్న ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లా ఆదివాసిల రాజకీయ శిక్షణ తరగతులు ఆదివారం ప్రారంభమయ్యాయి. ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లా నుంచి ప్రతి మండలం నుంచి ముగ్గురు చొప్పున 130 మంది హాజరయ్యారు. వారికి మూడు రోజులపాటు అనుభవజ్ఞులైన రిసోర్స్ పర్సన్ శిక్షణ




ఇవ్వనున్నారు. ఈ శిక్షణ కార్యక్రమానికి ముందు దేశ రక్షణ కోసం పోరాడి అమరుడైన జవాన్ మురళి నాయక్ ఆత్మకు శాంతి కలగాలని రెండు నిమిషాలు మౌనం పాటించారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా మూడు రోజులపాటు జరగనున్న లంబాడి ఆదివాసీల శిక్షణ తరగతులకు హాజరైన వారిని ఉద్దేశించి జాతీయ ఆదివాసి శిక్షణ కన్వీనర్ రాహుల్ బల్ మాట్లాడుతూ రాహుల్ గాంధీ, మల్లికార్జున్ ఖర్గే ఆదేశాల మేరకు ఈ శిక్షణ తరగతులను నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఆదివాసీల స్థితిగతులపై ఆరా తీయడంతో పాటు వారు ఎదుర్కొంటున్న సమస్యలు ఏ రకంగా పరిష్కరించుకోవాలని ఆలోచనతో రాజకీయ శిక్షణ తరగతులను ప్రారంభించడం జరిగిందని అన్నారు. లంబాడి, ఆదివాసి మహిళలు వంటింటికి పరిమితం కాకుండా రాజకీయంగా ముందుకు రావాలని, అప్పుడే ప్రజా సేవ చేయడానికి అవకాశం ఉంటుందని అన్నారు. ఇప్పటికే మూడు జిల్లాల్లో కాంగ్రెస్ రాజకీయ శిక్షణ తరగతులు పూర్తి అయ్యాయని అన్నారు. అనంతరం నియోజకవర్గ వారీగా శిక్షణ తరగతులు నిర్వహించడం జరుగుతుందని ఇందులో పాల్గొన్న వారే అందులో పాల్గొని శిక్షణ ఇవ్వడం జరుగుతుందని అన్నారు. ఈ సమావేశంలో ట్రైకాన్ చైర్మన్ బెల్లయ్య నాయక్, జిల్లా శిక్షణ ఇన్చార్జి మల్లేశ్వరి, రాణా ప్రతాప్, దుర్గం భాస్కర్, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్, జిసిసి చైర్మన్ కోట్నాక తిరుపతి, మాజీ ఎమ్మెల్యే అజ్మీర రేఖా నాయక్, ఆదిలాబాద్ పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఆత్రం సుగుణ, మండల కాంగ్రెస్ అధ్యక్ష కార్యదర్శులు ముజాఫర్ అలీ ఖాన్, మేకల మాణిక్యం, సయ్యద్ ఇసాక్, సుభాష్ రెడ్డి, మిక్కిలినేని రాజశేఖర్, ఏనుగు సుభాష్ రెడ్డి, దుర్గం లక్ష్మీనారాయణ, అల్లం రవి తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ తెలుగు సాహితి సంబరాలు

### - మాతృదేవోభవ ఐపిఎల్ మదర్ అవార్డు అందుకున్న ఎర్రవెల్లి మెర్సీ రాణి

**రామకృష్ణాపూర్, మే 11, సూర్య మేజర్ న్యూస్.**

అమేజింగ్ వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్, ఇంటర్నేషనల్ మార్వెల్ బుక్ ఆఫ్





రికార్డ్స్ అందుకున్న ఎర్రవెల్లి సమీక్ష, శ్రీ శ్రీ కళావేదిక నిరంతర సాహితి సంబరాల్లో భాగంగా వర్ధమాన కవులను, కళాకారులను, రచయితలను ప్రోత్సహించాలని ఉద్దేశంతో ప్రపంచ తెలుగు సాహితి సంబరాలను ఏలూరులోని మహాలక్ష్మి గోపాల స్వామి కళ్యాణ మండపంలో శనివారం రోజున 48 గంటలు రెండు రోజులపాటు జరిగే ప్రపంచ స్థాయి తెలుగు సాహితి సంబరాలను శ్రీ శ్రీ కళావేదిక అంతర్జాతీయ చైర్మన్ కత్తిబండ ప్రతాప్ ఆద్వర్యంలో నిర్వహించారు.అందులో భాగంగా మంచిర్యాల జిల్లా మందమర్రి మండలం రామకృష్ణాపూర్ పట్టణ ప్రాంతానికి చెందిన సమీక్ష ఆర్ట్స్ అకాడమీ చైర్పర్సన్ ఎర్రవెల్లి మెర్సీ రాణి ప్రేమ ధైర్యం, సాంప్రదాయాల పరిరక్షణ గురించి పిల్లలకు అవగాహన కల్పిస్తూ కళారంగాన్ని ముందుకు తీసుకు వెళ్తున్న సందర్భంగా తన అమూల్యమైన సేవలను గుర్తించి అభినందిస్తూ మాతృదేవోభవ ఇండియన్ మదర్ జాతీయ ప్రతిభ పురస్కారాన్ని అందజేసారు. అలాగే సమీక్ష అర్ట్స్ అకాడమీ లో చదువుతోపాటు వివిధ రంగాల్లోకి ముందుకు దూసుకెళ్తూ నేషనల్ ఇంటర్నేషనల్ వరకు వెళ్లి వచ్చిన చిన్నారి ఎర్రవెల్లి సమీక్ష 48 గంటల వరల్డ్ రికార్డులో శ్రీ కళావేదిక పై తన నృత్యాన్ని ప్రదర్శించి అందులో పాల్గొనడం జరిగింది. అనంతరం చిన్నారిని శాలువా, పూలమాలతో ఘనంగా సన్మానించి అమేజింగ్ వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్ ఇంటర్నేషనల్ మార్బల్ బుక్ ఆఫ్ రికార్డ్, టీఎన్ఏ బుక్ ఆఫ్ రికార్డ్స్ ( తెలుగు అసోసియేషన్ ఆఫ్ నేషనల్ అకాడమీ ) కల్చరల్ టాలెంట్ బుక్ ఆఫ్ రికార్డును అందజేసారు. ఈ కార్యక్రమంలో కొల్లి రమావతి అంతర్జాతీయ సమన్వయ కర్త జాతీయ కన్వీనర్, ఈశ్వరి భూషణం, పార్థసారధి, తదితరులు పాల్గొన్నారు.



## ఆర్మీ జవాన్ల సేవలు మరువలేనివి.. జోగు రామన్న

**ఆదిలాబాద్,11మే,సూర్య మేజర్ న్యూస్ :**

పహల్గమ్ లో జరిగిన ఉగ్ర దాడిలో చనిపోయిన భారతీయుల ఆత్మ శాంతి తో పాటు ఇండియా పాకిస్తాన్ యుద్ధంలో వీరమరణం పొందిన ఆర్మీ జవాన్లు స్మారకార్థం వారి త్యాగాలను స్మరించుకుంటూ ఆదివారం ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో బి ఆర్ పార్టీ ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ప్రదర్శన కార్యక్రమాన్ని చేపట్టారు. మాజీ మంత్రి జోగు రామన్న పాల్గొని కొవ్వొత్తులతో శ్రద్ధాంజలి ఘటించారు. వినాయక చౌక్ లోని అమరుల స్తూపం వద్ద గౌరవ వందనంతో పాటు పూలను సమర్పించారు. పాకిస్తాన్ ముర్దాబాద్ అంటూ నినాదాలతో గర్జించారు. జోగు రామన్న మాట్లాడుతూ ప్రతి భారత ఆర్మీ జవాన్లు వారి సేవలు వెలకట్టలేనిదని కొని ఆడారు.

## సైబర్ నేరాల పై విద్యార్థులకు షీ టీం అవగాహన సదస్సు.

**మంచిర్యాల టౌన్,మే 10,సూర్య మేజర్ న్యూస్:** మంచిర్యాల జిల్లా కేంద్రంలోని వికాస తరంగిణి ఆధ్వర్యంలో జరుగుతున్న సమ్మర్ క్యాంప్ లో విద్యార్థులకు షీ టీం సభ్యులు సైబర్ నేరాలు పై అవగాహనా




కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా షీ టీం సభ్యులు మాట్లాడుతూ ఆకతాయిల ఆట కట్టించి మహిళలకు రక్షణ కల్పించేది షి టీం కర్తవ్యం అన్నారు.మహిళలు ఏదైనా సమస్య వస్తే వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయాలని అన్నారు.సైబర్ నేరాల పై అవగాహనా కలిపించారు.వచ్చిన ఫిర్యాదు పై తక్షణమే షీ టీం పోలీసులు స్పందించి సంబంధిత విభాగాలకు సమాచారం అందిస్తామన్నరు.ఫిర్యాదు చేసిన మహిళకు షీ టీం బృందాలు సహాయం చేస్తాయని తెలిపారు.ఆకతాయిల నుండి మరి ఏ ఇతర వేధింపులకు గురవుతున్న మహిళలు ఫిర్యాదు చేయాలనుకుంటే 6303923700 నెంబర్ సంప్రదించాలని కోరారు.అలాగే అత్యవసర సమయంలో డయల్ 100 కి ఫిర్యాదు చేయాలన్నారు.ఫిర్యాదు చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో వికాస తరంగిణి సభ్యులు,షీ టీం సభ్యులు శ్రవణ్,జ్యోతి, విద్యార్థులు పాల్గొన్నారు.

## రెండు మొబైల్ ఫోన్లను సిఐఆర్ ద్వారా ట్రేస్ చేసి బాధితులకు అప్పగించిన వాంకిడి పోలీస్

**వాంకిడి మే 11సూర్య మేజర్ న్యూస్**

మండలంలోని కోమటిగూడకు చెందిన వినేష్. బంబార గ్రామానికి చెందిన బిక్కు అనే వ్యక్తులు ఇటీవల వారి సెల్ ఫోన్లను పోగొట్టుకున్నారు. వెంటనే పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడంతో సీఈఐఆర్ పోర్టల్ ద్వారా పోగొట్టుకున్న ఫోన్లను పోలీసులు స్వాదీనం చేసుకున్నారు. ఆదివారం బాధితులకు ఎస్సై ప్రశాంత్ ఆధ్వర్యంలో అప్పగించారు. ఎవరైనా ఫోన్లు పోగొట్టుకుంటే వెంటనే ఫిర్యాదు నమోదు చేసుకుంటే ఫోన్లు రికవరీ చేసే అవకాశం ఉంటుందని ఎస్సై అన్నారు. మొబైల్స్ ను ట్రేస్ చేయడంతో ప్రతిభ కనబర్చిన కానిస్టేబుల్ నయిమ్ ను అభినందించారు.



## అనారోగ్యంతో వంజర్ గ్రామ సర్పంచ్ మృతి

**సారంగాపూర్,ఏప్రిల్ 12,సూర్య మేజర్ న్యూస్**

మండలంలోని వంజర్ గ్రామ తాజా మాజీ సర్పంచ్ గోనె లక్ష్మణ్ అనారోగ్యంతో ఆదివారం రోజు మృతి చెందారు.గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన ఆదివారం రోజు మృతి చెందడంతో గ్రామంలో విషాద ఛాయలు నెలకొన్నాయి.కుటుంబ సభ్యుల రోదనలు మిన్నంటాయి.

## ఈఎపిసెట్ ఫలితాలలో లో మంచిర్యాల ఆల్ఫోర్స్ కళాశాల ప్రభంజనం

**మంచిర్యాల టౌన్,మే 10,సూర్య మేజర్ న్యూస్ :**

ఈఎపిసెట్ ఫలితాలలో లో మంచిర్యాల ఆల్ఫోర్స్ కళాశాల ప్రభంజనం.ఆదివారం వెలువడిన ఈఎపిసెట్ ఫలితాలలో మంచిర్యాల ఆల్ఫోర్స్ కళాశాల కు చెందిన రాష్ట్ర స్థాయి ర్యాంక్ (732) సాధించినట్టు కళాశాల యాజమాన్యం తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ నరేందర్ రెడ్డి విద్యార్థులు,తల్లితండ్రులు, ఉపాధ్యాయల కృషి ని అభినందించారు.